# కదిలొచ్చిన కన్నెపల్లి కల్పవల్లి

- భక్త జనసంద్రంగా మేడారం
- నిర్విఘ్నంగా పూర్తయిన తొలి ఘట్టం
- మదిమదిలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం
- నేడు గద్దెపైకి సమ్మక్క తల్లి ఆగమనం



మేడారం మహాజాతరలో భాగంగా బుధవారం కన్నెపల్లి నుంచి మేడారం బయల్దేరిన సారలమ్మ

ములుగు, ఫిబ్రవరి 21(నమస్తే తెలంగాణ): మేడారం మహా జాతరలో తొలి ఘట్టం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి 12.12 గంటలకు గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలి వచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను కనులారా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్రలోని సిరోంచ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క-సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కొని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లుకడిగి (జంపన్న వాగు మీద జంట వంతెనలున్నా సరే కోయ జాతి సంప్రదాయం ప్రకారం వాగులోంచే సారలమ్మను తీసుకురావడం ఆనవాయితీ) మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వడ్డెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు.

### దారిపొడవునా జనసందోహం

సారలమ్మ మేడారానికి బయల్దేరిందన్న సమాచారం తెలియగానే మేడారం జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా కన్నెపల్లికి పరుగులు తీశారు. గుడి నుంచి బయలుదేరిన సారలమ్మ కన్నెపల్లి వాడవాడనా తిరగుతూ బిడ్డలకు దీవెనలిచ్చింది. ఇల్లిల్లూ సారలమ్మకు చీరె, సారె పోసి కాళ్లు కడిగి నీళ్లు నెత్తిన చల్లుకున్నది. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమ నిష్ఠలతో ఉదయం నుంచి ఉపవాసం ఉన్న ప్రధాన వడ్డె కాక సారయ్య ఆధ్వర్యంలో సారలమ్మ మేడారం గద్దెకు పయనమైంది. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు. శివాలూగె శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సారలమ్మకు నీరాజనం పలికారు. కన్నెపల్లి నుంచి జంపన్నవాగు దాక ఒక దృశ్యం.. జంపన్నవాగు నుంచి మేడారం వరకు మరో దృశ్యం! ఈ రెండు దృశ్యాల నడుమ జంపన్నవాగు ఒక్కసారిగా కోల్..కోల్.. రాగాలతో ఓలలాడింది. ఉప్పొంగిన జంపన్న అక్క కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్నాడా అన్నంత ఉద్విగ్న వాతావరణం నెలకొన్నది.

### పులకించిన మేడారం

మేడారం పొలిమేరలోకి సారలమ్మ రాగానే సంబుర వాతావరణం వెల్లివిరిసింది. సారలమ్మ మేడారం గుడిలోకి చేరగానే ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. పూజలు నిర్వహించిన అనంతరం సారక్కను మేడారం గద్దెపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు వారి వారి గద్దెలపై ఆసీనులయ్యారు.

### నేడు చిలుకలగుట్ట నుంచి సమ్మక్క రాక

మేడారం జాతరలో అత్యంత ఉద్విగ్నతకులోనయ్యే ఘట్టం సమ్మక్క ఆగమనం. గురువారం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి తరలి వచ్చి భక్తుల మొక్కులు అందుకోనున్నది. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య సమ్మక్క తల్లిని గద్దెలపై ప్రతిష్ఠించనున్నారు.

### గద్దెల సమీపంలోకి బస్సులు : సజ్జనార్

జాతర సందర్భంగా ఆర్టీసీ బస్సులు అమ్మవార్ల గద్దెలకు అతి సమీపంలోకి వెళ్తాయని, భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా వనదేవతలను దర్శించుకోవాలని టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు.

### సమ్మక్క-సారక్కకు ప్రణమిల్లుదాం: మోదీ ట్వీట్

మేడారం మహాజాతరపై ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా తెలుగులో ట్వీట్ చేశారు. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటైన, మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే చైతన్యవంతమైన వ్యక్తీకరణ అయిన ఈ జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలిపారు.

## అటు కరెంట్.. ఇటు నీటికి కటకట

ఏటూరునాగారం/వాజేడు/ములుగు రూరల్/తాడ్వాయి, ఫిబ్రవరి 21: మేడారంలోని జంపన్నవాగు ప్రాంతంలో బుధవారం రాత్రి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. సుమారు 20 నిమిషాల పాటు జంపన్నవాగు నుంచి కన్నెపల్లి మలుపు వద్ద గల స్తూపం వరకు పూర్తిగా అంధకారంగా మారింది. నడుచుకుంటూ పుణ్యస్నానాలు చేసేందుకు కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు తమవారు కనిపించక ఆందోళనపడ్డారు. స్నానఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ నుంచి నీళ్లు రాకపోవడంతో వేలాది మంది స్నానాలు మధ్యలోనే ఆగిపోయాయి. కాగా ఛత్తీస్‌గఢ్, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల నుంచి ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన వారు ఊరట్టం వైపు గుడారాలు వేసుకొని విడిది చేయగా, నీటి కోసం ట్యాంకర్ల వెంట పరుగులు తీశారు. రెడ్డిగూడెంలో గద్దెలకు సమీపంలో ఉన్న ఒక్క బోరింగు వద్ద బకెట్లను వరుసగా పెట్టి గంటల తరబడి వేచి ఉన్నారు. అటు కరెంట్, ఇటు నీటి సరఫరా లోపంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రష్యాలో చిక్కుకున్న వారిని రప్పించాలి

- ఎంపీ అసదుద్దీన్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాలో చిక్కుకున్న 12 మంది భారతీయులను రక్షించి స్వస్థలాలకు తీసుకురావాలని ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ బుధవారం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జయశంకర్‌ను కోరారు. వీరిలో తెలంగాణ నుంచి ఇద్దరు, కర్ణాటక నుంచి ముగ్గురు ఉన్నారని, వారంతా రష్యాలో నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.


**APOLLO TYRES LTD** **SCRAP SALE**

OFFERS ARE INVITED FOR SALE OF FOLLOWING RUBBER BASED SCRAPS: RUBBER COMPOUND, FABRIC, BLADDER, GREEN TYRES, TRIMMINGS, NYLON WASTE,SCRAP CHEMICALS, CARBON SWEEPING, NYLON YARN, RADIAL STEEL BELT, BEADWIRE, BEADS REMOVED FROM CUT/GREEN TYRES, SCRAP BARE BEADWIRE,RADIAL STEEL WIRE, WASTE OIL, CORRUGATED PAPER, GUNNY BAGS, IRON AND STEEL SCRAPS, HOOP IRON, FIRE WOOD, MIXED POLYTHENE SCRAP, EMPTY CARBON BLACKBAGS, COPPER/ALUMINIUM SCRAP, ITEMS FROM FIREPIT, CONVEYOR BELTS, SCRAP GASKETS FROM CURING PRESSES, DAMAGED POLYTHENE CARBOUY, UNUSEABLE HDPE BAGS, JUMBO BAGS, PLYWOOD, WOODEN PLANK/IMPORTED WOOD, NYLON BOBBINS, SCRAP LINER FABRIC INCLUDING CUT PIECES, USED TURRET LINERS, OIL STEEL DRUMS, EMPTY CARBOUY, STAINLESS STEEL, EMPTY SHELL ROLLS-WOOD, CUT TYRES, TUBES, FLAPS, VALVES, CRUMB RUBBER, EMBOSSED COLOUR POLY, USED TYRES/TUBES/FLAPS ETC., AS SPECIFIED IN THE E-AUCTION DOCUMENTS, FROM OUR LOCATIONS AT PERAMBRA/KALAMASSERY (COCHIN), LIMDA (BARODA), ORGADAM SRIPERUMBUDUR (CHENNAI), CHINNAPANDURU (A.P), HYDERABAD, RIC KUNDLI, SONEPAT, AND RIC HYDERABAD.

**VENDOR SHOULD HAVE ALL THE APPLICABLE PRODUCTS, EPR REGISTRATION ON THE STATE OR CENTRAL POLLUTION CONTROL BOARD (SCPB / CPCB), MINISTRY OF ENVIRONMENT AND FORESTS, GOVERNMENT OF INDIA ALONGWITH ALL OTHER PERMISSIONS REQUIRED TO RECYCLE/RE-PROCESS AND REFURBISH AS PER CATEGORY.**

FOR E-AUCTION, PLEASE WRITE OR CONTACT PERSONALLY MR. AMBUJ JAIN WITHIN 10 DAYS WITH A DRAFT FOR RS. 1000/- PAYABLE AT GURGAON (NON- REFUNDABLE) favouring APOLLO TYRES LTD. 'APOLLO HOUSE', 7 INSTITUTIONAL AREA, SECTOR 32, GURGAON 122001, HARYANA, ALONG WITH COPY OF ALL APPLICABLE CERTIFICATES,

**TELEPHONE: 0124 2383002 EXTN 417, FAX: 0124 2383020.**
**EMAIL: ambuj.jain@apollotyres.com**


## అటవీశాఖలో గ్యాలంటరీ అవార్డులు

- పరిశీలించాలని రాష్ట్రాలకు కేంద్ర పర్యావరణ శాఖ లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): అటవీశాఖలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గ్యాలంటరీ అవార్డులు అందజేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలకు బుధవారం లేఖలు రాసింది. అటవీశాఖలో విధి నిర్వహణలో పలువురు ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ మేరకు వారి పేరుతో ఏదైనా అవార్డులు ఇవ్వాలని తెలంగాణ అటవీశాఖలో పనిచేస్తున్న డిప్యూటీ కన్జర్వేటర్ డీవీ రెడ్డి కేంద్రానికి ఈ నెల 1న లేఖ రాశారు.

## అక్షర చిట్‌ఫండ్ చైర్మన్, ఇద్దరు డైరెక్టర్ల అరెస్ట్

రాంనగర్(కరీంనగర్) ఫిబ్రవరి 21: ఖాతాదారులను మోసం చేసి సొంత ఆస్తులు కూడబెట్టుకున్న అక్షర చిట్‌ఫండ్ చైర్మన్, ఇద్దరు డైరెక్టర్లను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హన్మకొండలోని సుబేదారి ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన పేరాల శ్రీనివాసరావు అక్షర చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసి తన భార్య శ్రీవిద్యతోపాటు మరో నలుగురిని డైరెక్టర్లుగా నియమించారు. పెద్ద ఎత్తున ఖాతాదారులను నమ్మించి డిపాజిట్లు సేకరించి అక్షర టౌన్‌షిప్ పేరిట స్థిరాస్తులను కొనుగోలు చేశాడు. వారి దగ్గర చిట్టి వేసి మోసపోయిన రిటైర్డ్ ఉద్యోగి శ్రీరాం వెంకట్‌రెడ్డి ఫిర్యాదుతో.. అక్షర చిట్‌ఫండ్ చైర్మన్ పేరాల శ్రీనివాసరావు, డైరెక్టర్లు సూరినేని కొండాల్‌రావు, ఉప్పల రాజేందర్‌ను అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు డైరెక్టర్లు పేరాల శ్రీవిద్య, వరప్రసాద్, గోనె రమేశ్ పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

## అవినీతి అధికారిణి జగజ్యోతికి రిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): కాంట్రాక్టరు నుంచి రూ. 84 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగజ్యోతిని నాంపల్లి కోర్టులో ఏసీబీ అధికారులు బుధవారం హాజరుపరిచారు. ఉస్మానియా దవాఖానలో వైద్య పరీక్షల అనంతరం ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా ఆమెకు 14 రోజుల డిమాండ్ విధించారు. ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత వారం జగజ్యోతి నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు రూ.65.50 లక్షల నగదు, రూ.1.51,08,175 విలువైన 3.639 కిలోల బంగారం, ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆమెకు ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు.

## 24న కలెక్టర్లతో ధరణి కమిటీ సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): ధరణి పునర్నిర్మాణ కమిటీ ఈ నెల 24న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 12 అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అవి: 1) పెండింగ్ దరఖాస్తులు, వాటి పరిష్కారానికి సూచనలు. 2) నిషేధిత జాబితాలో ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలు. 3) అడ్‌హాక్ ల్యాండ్ ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కారమైన కేసులు, సంబంధిత అంశాలు. 4) సాదాబైనామా దరఖాస్తుల స్థితి. 5) ఆర్‌ఎస్‌ఆర్/సేత్వార్‌కు సంబంధించిన సమస్యలు. 6) అధికారుల బాధ్యతలు, ఆర్వోఆర్ చట్టంలో చేయాల్సిన మార్పులు. 7) రిజిస్ట్రేషన్లలో సమస్యలు. 8) ఇనాం, జాగీర్ వంటి వాటిపై పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు. 9) షెడ్యూల్డ్ ఏరియాల్లో భూముల సమస్యలు. 10) రెవెన్యూ-అటవీ శాఖల మధ్య విభేదాలు. 11) దేవాదాయ, వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన సమస్యలు. 12) భూ పరిపాలనకు సంబంధించి రెవెన్యూ వ్యవస్థలో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులు.




This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

**Format-C2**

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

**(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

*Name of Election : **BIENNIAL ELECTION TO THE COUNCIL OF STATES-2024 (BY THE ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY)**

Name of State/UT : **Telangana**

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| SI. No. | Name of Constituency | Name of candidate | (A)Pending Criminal Cases | | (B)Details about cases of conviction for criminal offences | | |
| | | | Name of Court, Case No. & status of the cases (s) | Sections of the Acts concerned & brief description of offence (s) | Name of Court & date (s) of orders(s) | Description of offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| 1 | BY THE ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY | RAVI CHANDRA VADDIRAJU | FIR No: 523/2018, dated:17.12.2018Subedari Police Station, Warangal Commissionerate VI Addl.Junior Civil Judge Warangal CC No:158 of 2019 | U/Sec.188,171-E, IPC, 127 (A) RPA An Allegation of Election Code Violation | -NA- | -NA- | -NA- |
| | | | FIR No: 307/2018, dated:16.03.2019 Metwada Police Station, Warangal Commissionerate VI Addl. Junior Civil Judge Warangal CC No: 5954/22 | U/Sec. 171-E, 188,IPC 123(1)RPA An Allegation of Election Code Violation | | | |
| | | | FIR No: 516/2018, dated:23.06.2023, Jangoan Police Station, Jangaon I-Prl.Junior Civil Judge, Jangaon CCNo:762/2023 | U/Sec.171(B)(E), 468, 471, 420, 120(b)IPC An Allegation of Election Code Violation | | | |
| | | | FIR No: 411/2018, dated:24.01.2019 Intezargunj Police Station Warangal Commissionerate I-Addl.Jr.Civil Judge-cum-I-Addl Judicial Magistrate of first Class, Warangal CC No: 134/19 | U/Sec.143,149, 188,290,341 IPC An allegation of Election code Violation | | | |
| | | | FIR No: 473/2018, dated:27.12.2018, Mills Colony, Police Station Warangal Commissionerate I-Addl.Jr.Civil Judge-cum-I-Addl Judicial Magistrate of first Class, Warangal CC No: 3289/2018 | Sec.188 IPC An allegation of Election code Violation | | | |
| | | | FIR No: 137/2021, dated:02.05.2022 Madikonda Police station, Warangal Commissionerate III-Addl. Jr. Civil Judge, Warangal CC No: 1216/2022 | Sec.304A,IPC 180,181(MV ACT) An allegation of Allowing Unauthorized person to drive vehicle | | | |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of constituency.

**Sd/- Signature of the Officer bearer of the Political Party**
**Name and Designation: SOMA BHARATH KUMAR**
**General Secretary**
**BHARAT RASHTRA SAMITHI**